31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 29 జనవరి 2026 పేజీలు : 8

## సింగరేణి వ్యవహారంలో
# కథనాలన్నీ అవాస్తవం

**-కాంగ్రెస్ హయాంలో అవినీతికి నో ఛాన్స్**
**-ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 28 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కల మధ్య గడిచిన కొంతకాలంగా విభేదాలు ఉన్నట్లు వస్తున్న కథనాలు, పుకార్లలో ఎలాంటి వాస్తవం లేదని... వారిద్దరి మధ్య విభేదాలు ఎంత మాత్రం లేవని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు స్పష్టంగా చెప్పారు. బుధవారం సాయంత్రం పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తెలంగాణ ప్రభుత్వంలోని మంత్రులందరూ కలిసే పని చేస్తున్నారని... అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. కొద్దిరోజులుగా ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తుందని, ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు ...విమర్శలను శ్రీధర్ బాబు కొట్టిపారేశారు.సింగరేణిలో బొగ్గుస్కాం అంటూ....కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఇద్దరు కలిసి నాటకాలు ఆడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు.సోషల్ మీడియా, కొన్ని సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకొని అసత్యపు ప్రచారం చేస్తున్నారని, వీటిని ఎవరు పట్టించుకోరు అన్నారు. సింగరేణి బొగ్గు పరిశ్రమకు సంబంధించి వస్తున్న కథనాలన్నీ కూడా పూర్తిగా అవాస్తవమని శ్రీధర్ బాబు తేల్చి చెప్పారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న నలుగురు మంత్రులు కూర్చొని మాట్లాడుకుంటే కూడా తప్పుగా కథనాలను అల్లడం పై మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సైట్ విజిట్ అనేది గత ప్రభుత్వ హాయములోనే ఉందని పేర్కొన్నారు.

**బిఆర్ఎస్ పదేళ్లలో ఎనిమిది లక్షల కోట్ల అప్పు**

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యం**

ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో 65 వేల కోట్ల రూపాయల అప్పు జరిగితే.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 సంవత్సరాల భారత రాష్ట్ర సమితి పరిపాలనలో ఎనిమిది లక్షల కోట్ల అప్పు అయిందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి పెద్ద పెల్లి పార్లమెంట్ ఏరియా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు రామగుండం వచ్చిన సందర్భంగా మీడియాతో సుదీర్ఘంగా మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ సహాయములో జరిగిన అప్పులకు ప్రస్తుతం సుమారుగా 6,500 కోట్ల రూపాయల వడ్డీని కాంగ్రెస్ ప్రభుత్వం కడుతుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ చేపడుతున్న అభివృద్ధి పనుల మూలంగా జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం తథ్యమని మంత్రి జూపల్లి చెప్పారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోనున్న మున్సిపాలిటీ, కార్పొరేషన్ల స్థానాలన్నీ కూడా కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని, రామగుండం కార్పొరేషన్ లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని మంత్రి జూపల్లి జోష్యం చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి తదితరులున్నారు.

## మున్సిపల్ ఎన్నికల కోడ్
# నియమావళిని పాటించాలి

**-ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరు సహకరించాలి**
**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 28:** ఎన్నికల కోడ్ నియమావళిని అందరు తప్పనిసరిగా పాటించాలని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరు సహకరిం చాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో మినీ సమావేశ హాల్ లో ఏర్పాటు చేసిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హాజరయ్యారు. వీరితో పాటు జిల్లా అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలకు సంబంధించిన గోడ రాతలు, వాల్‌పోస్టర్, ఫ్లెక్సీ బ్యానర్లు తొలగించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల దూరం నిబంధన పాటించాలని కోరారు. ఎన్నికలు జరిగే 5 మున్సిపాలిటీల్లో అనుమతులు లేకుండా సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు.అన్ని రాజకీయ పార్టీల ప్రతి నిధులు ఎన్నికల నియమావళి పాటించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలకు లోబడి ఎన్నికల ఖర్చును వినియోగించుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఎన్నికల ప్రచార కరపత్రాలపై తప్పని సరిగా ప్రింటర్ల సమాచారం ఉండాలని రాజకీయ పార్టీలకు సూచించారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు సంహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నోడల్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా ఎన్నికల విభాగం, తదితరులు పాల్గొన్నారు.

## ఏసిబి దాడులు..
# విజిలెన్స్ విచారణ మీ అభివృద్ధికి నిదర్శనం




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 28 :** ఏసిబి దాడులు.. విజిలెన్స్ విచారణ మీ అభివృద్ధికి నిదర్శనమని, జగిత్యాల మున్సిపాలిటీని ఎమ్మెల్యే సంజయ్ భ్రష్టు పట్టించారని, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రారంభించి.. రెండేళ్లుగా ఎందుకు వినియోగంలోకి తీసుకరాలేదని, పదేళ్ల కాంగ్రెస్ కార్యకర్తల శ్రమను ఎమ్మెల్యే సంజయ్ దోచుకుంటున్నారని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఇందిరాభవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ ఉన్నది మాట్లాడితే ఉలిక్కి పడుతున్నారని, గత ఐదేళ్ల మున్సిపల్ పాలకమండలి పదవి కాలంలో 16 మంది కమిషనర్లు మారారని, దేశంలోనే ఇలాంటి పరిస్థితి ఎక్కడా లేదన్నారు. కమిషనర్లు పని చేయలేదని పంపించారా, మీకు సహకరించలేదని పంపించారా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే పుణ్యమా అని 8 మంది ఉద్యోగులు జైలు పాలయ్యారని, ఏసిబి దాడులు, విజిలెన్స్ విచారణ ఎమ్మెల్యే ప్రగతికి నిదర్శమని ఏద్దేవా చేశారు. బిఆర్ఎస్ పార్టీ నుండి మున్సిపల్ చైర్పర్సన్ గా ఎన్నికైన ప్రజాప్రతినిధి ఎమ్మెల్యే వేధింపులు తట్టుకోలేక మానసిక క్షోభతో రాజీనామా చేశారని, బలహీనవర్గాలకు చెందిన చైర్పర్సన్ సీటు ఖాళీ అయితే మళ్లీ బలహీనవర్గాలతో భర్తీ చేయకుండా చట్టాల్లోని లోసుగులను ఆసరా చేసుకొని బలహీనవర్గాల హక్కులను కాజేశారన్నారు. అభివృద్ధి పనులను తాను అడ్డుకుంటున్నానని ఎమ్మెల్యే వ్యాఖ్యానించడం హస్యస్పదమని, ఎల్‌ఎల్ గార్డెన్ రోడ్డు -2లో

## మున్సిపల్ ఎన్నికలపై
# అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**-హుజూరాబాద్ జమ్మికుంటల్లో.. నామినేషన్ల స్వీకరణ**
**-కేంద్రాలను సందర్శించిన కలెక్టర్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్,జనవరి 28 :** మున్సిపల్ ఎన్నికలను అధికార యంత్రాంగం పకడ్బందీగా నిర్వహించాలని, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన నామినే షన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, నామినేషన్ ఫారాలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆయా వార్డు -2లో

# నేడు కొత్తగట్టులో "మత్స్య గిరీంద్రుని" కల్యాణోత్సవం

**-కల్యాణోత్సవానికి, జాతరకు విస్తృత ఏర్పాట్లు**

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

వరంగల్ - కరీంనగర్ రహదారిపై శంకరపట్నం మండలం కొత్తగట్టులో గుట్టపై ప్రసిద్ధి చెందిన శ్రీ మత్స్య గిరీంద్రస్వామి దేవాలయంలో స్వామి వారి కల్యాణోత్సవం,జాతర గురువారం జరగనుంది.మత్స్య గిరీంద్రుడు,భూదేవి నీలాదేవి కల్యాణమహోత్సవానికి ఆలయ కమిటీ,అర్చకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.కాకతీయుల కాలంలో ఈ ఆలయాన్ని నిర్మించారు.మాజీ ఎంపీ వొడితల రాజేశ్వర్ రావు మాజీ మంత్రులు కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, ఇనుగాల పెద్దిరెడ్డి, అప్పటి దేవాలయ చైర్మన్ కోరెం రాజిరెడ్డి గ్రామస్తులు గతంలో ఆలయ అభివృద్ధికి కృషి చేసారు.గతంలో మెట్లమార్గంలోనే గుట్ట ఎక్కేవారు.కానీ 2008లో కెప్టెన్ కృషితోరోడ్డు నిర్మాణం జరిగింది. ప్రస్తుతం దాతల విరాళాలతో రాజ గోపుర నిర్మాణం జరుగుతోంది. విష్ణుమూర్తి చేప రూపంలో దర్శనమిచ్చే ఆలయంగా ఇది ప్రసిద్ధి చెందింది. మత్స్యగిరీంద్రుడిని దర్శించుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని



ప్రతీతి.కొత్త గట్టు గుట్టపై ఆహ్లాదకర మైన వాతావరణం కనిపిస్తుంది. ఇక్కడ కోనేరు కూడా ఉంది.అక్కడ ఆంజనేయ స్వామి ఆలయం శివాలయం కూడా ఉన్నాయి.ఆలయంలో మత్స్య గిరీంద్రుని తోపాటు నరసింహస్వామి కూడా కొలువై ఉన్నారు. 1200 సంవత్సరంలో కాకతీయుల రాజు గణపతిదేవుడు వేటకు వస్తూ..మార్గమధ్యంలో కొత్తగట్టు గుట్టకు చేరుకున్నాడని,ఇక్కడ మునులు తపస్సు చేస్తుండగా చూశాడని, వారి ద్వారా మత్స్యగిరీంద్రుడు కొలువై ఉన్నట్లు తెలుసుకుని ఆలయం నిర్మించినట్లు,ధూపదీపనైవేద్యం, నిర్వహణకు నిధులు సమకూర్చినట్లు చెబుతారు.సోమకాసురుడనే రాక్షసుడు వేదాలను అపహరించేందుకు ప్రయత్నం చేయగా..విష్ణుమూర్తి చేప అవతారం ఎత్తి వేదాలతో సప్తసముద్రాల దాటి ఇక్కడికి చేరుకున్నట్లు పురాణ కథను చెప్తారు. సూదూర ప్రాంతాల నుండి భక్తులు వచ్చి స్వామివారిని దర్శించు కుంటారు.ప్రతి ఏడాది మాఘ శుద్ధ ఏకాదశి రోజున కళ్యాణం దేవాలయం లో నిర్వహిస్తున్నారు.పౌర్ణమి వరకు జాతర జరుగుతుంది.వేలాది మంది భక్తులు జాతర పురస్కరించుకుని ఆలయాన్ని సందర్శిస్తారు. మొక్కులు



చెల్లించుకుంటారు.బేతిగల్ గ్రామానికి చెందిన పద్మశాలి కులస్తులు స్వామి వారికి పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారు.స్వామివారి కల్యాణోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ,అర్చక బృందం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది.పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.



# హెల్ప్ లైన్ సెంటర్, కంట్రోల్ రూమ్, మీడియా సెల్ ఏర్పాటు

**-కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 233 1495**
**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ప్రారంభం**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 28 :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలో కంట్రోల్



రూమ్, హెల్ప్ లైన్ సెంటర్, మీడియా సెల్ ను ఏర్పాటు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. కంట్రోల్ రూమ్,హెల్ప్ లైన్ సెంటర్ ను జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, మీడియా సెల్ ను అదనపు కలెక్టర్ బుధవారం ప్రారంభించారు.ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చినా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పెయిడ్ న్యూస్, ఫేక్ న్యూస్ ప్రసారమైన, ఓటర్లు ఏదైనా సందేహాల నివృత్తికి, సమాచారం కోసం సంప్రదించిన వెంటనే స్పందించాలని సూచించారు.ఎన్నికల ఫిర్యాదుల ఉంటే ప్రజలు కంట్రోల్ రూం నెంబర్ 1800 233 1495 అందుబాటులో ఉంటుందని, ఫోన్ చేసి చెప్పవచ్చని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.కార్యక్రమం లో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు,నోడల్ అధికారులు గీత,శ్రీనివాసాచారి,నవీన్, భారతి తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ లీగల్ సెల్ చీఫ్ కన్వీనర్‌గా బైరి విజయ్

**-కోకన్వీనర్ల నియామకం**

**చురకలు ప్రతినిధి కోరుట్ల జనవరి 28 :** భారత రాష్ట్ర సమితి బీ ఆర్ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు బుధవారం కోరుట్ల పట్టణం మండలానికి చెందిన లీగల్ సెల్ కన్వీనర్‌లు కోకన్వీనర్ల నియామకాలను ప్రకటించారు ఈ సందర్భంగా కోరుట్ల పట్టణమండల బీఆర్ఎస్ లీగల్ సెల్ చీఫ్ కన్వీనర్‌గా బైరి విజయ్ కుమార్ను



నియమించగా కోకన్వీనర్లుగా సుతారి నవీన్ కుమార్ వనపర్తి క్రాంతికుమార్ వేముల నాగరాజు కటుకం రాజేష్ ఊరడి నరేందర్ రాస గౌతమ్ అల్వాల వినయ్ కుమార్ సదుల మాధురి ఓటారికారి రంజిత గట్ల సృజన్ కుమార్‌లను నియమిస్తూ వారికి నియామక పత్రాలను అందజేశారు ఈ నియామకాలపై బీఆర్ఎస్ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ సింగిరెడ్డి నారాయణ రెడ్డి కోరుట్ల పట్టణ పార్టీ కార్యదర్శి గుడ్ల మనోహర్ తదితర నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ నూతనంగా నియమితులైన లీగల్ సెల్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా నూతన లీగల్ సెల్ చీఫ్ కన్వీనర్ కోకన్వీనర్లు మాట్లాడుతూ పార్టీ న్యాయపరమైన కార్యకలాపాల ను సమర్థవంతంగా బాధ్యతా యుతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

# ఆత్మహత్యకు ప్రయత్నించిన వ్యక్తిని కాపాడిన డిస్ట్రిక్ట్ గార్డ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 28 :** సిరిసిల్ల మానేరు వాగులో దూకి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించిన వ్యక్తిని డిస్ట్రిక్ట్ గార్డ్ కానిస్టేబుల్స్ గంగరాజు,అనిల్ ధైర్యసాహసాలతో కాపాడారు.తంగలపల్లి గ్రామానికి చెందిన సూర నవీన్ (27) అనే వ్యక్తి బుధువారం సాయంత్రం తంగలపల్లి బ్రిడ్జి వద్ద మానేరు వాగులోకి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించాడు.ఆ సమయంలో విధి నిర్వహణలో భాగంగా అటువైపు వెళ్తున్న డిస్ట్రిక్ట్ గార్డ్ కానిస్టేబుల్స్ గంగరాజు, అనిల్ వెంటనే స్పందించి వాగులోకి దూకి ఆ వ్యక్తిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు.సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న అదనపు ఎస్పీ చంద్రయ్య,డీఎస్పీ నాగేంద్రచారి ఆ వ్యక్తితో మాట్లాడి కౌన్సెలింగ్ ఇచ్చి,కుటుంబ సభ్యులకు సమాచారం అందించి అప్పగిస్తామని పోలీస్‌శాఖ తెలిపింది.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 28 :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో సిరిసిల్ల మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయానామినేషన్ కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లను పరిశీలించిన ఆయనఅధికారులకు పలు సూచనలు చేశారు.అదనపు కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సీపీఐకి ఐదు వార్డుల్లో పోటీ

**-అభ్యర్థులు ఖరారు**



**చురకలు ప్రతినిధి కోరుట్లజనవరి 28 :** కోరుట్ల మున్సిపాలిటీలో జరిగే ఎన్నికల్లో సీపీఐ పార్టీ తరఫున ఐదు వార్డుల్లో పోటీ చేయనున్న అభ్యర్థులను ఖరారు చేసినట్లు సీపీఐ పట్టణ కార్యదర్శి ఎండి.ముక్రం బుధవారం తెలిపారు ఈ సందర్భంగా కోరుట్ల లోని కాంగ్రెస్ పార్టీ భవన్‌లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు తో సీపీఐ అభ్యర్థులు చర్చలు నిర్వహించారు ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో ఎన్నికల పొత్తు కొనసాగిందని అదే అవగాహన తో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పొత్తు కొనసాగించాలని కోరారు కోరుట్ల మున్సిపాలిటీ లోని మొత్తం 33 వార్డులలో ఐదు వార్డుల్లో సీపీఐ అభ్యర్థులుఅలాగే కొన్ని వార్డుల్లో సీపీఎం అభ్యర్థు లు పోటీ చేస్తారని తెలిపారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ గెలుపు అవకాశాలు ఉన్న అభ్యర్థులకే మద్దతు ఉంటుందని పేర్కొన్నారు అన్ని వార్డులపై క్షుణ్ణంగా పరిశీలన చేపట్టి అనంతరం తుది నిర్ణయం ప్రకటిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుతారి రాములు ఎన్నం రాధా ఎండి ఉస్మాన్ రామిల్ల రాంబాబు చిన్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో తొలి రోజు 10 నామినేషన్ల దాఖలు



**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 28:** ధర్మపురి మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా బుధవారం తొలి రోజు 10 నామినేషన్లు దాఖలయ్యాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు పడాల రవీందర్, ఊటూరి మహేష్, బుధారపు హనుమ సాగర్, ఎలిగేటి కరుణ, బైర్నేని వేణుగోపాల్, రిజర్వ్ రిటర్నింగ్ అధికారి కొలిచాల సత్యరాజు నామినేషన్ పత్రాలు పరిశీలించి స్వీకరించారు. 11వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా జక్కు పద్మ రవీందర్, 10వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా సంగి సత్తెమ్మ, 14 వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా సంగి రేఖ,9వ వార్డు బిజెపి అభ్యర్థిగా కొంపల పద్మ,13 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా చీపిరిశెట్టి రాజేష్, పదవ వార్డు నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఓడ్నాల మదన్, 3వ వార్డు నుండి బిజెపి అభ్యర్థిగా ఇందారపు వాసు, 7వ వార్డు నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా గుర్రాల సుధాకర్, 4 వ వార్డు నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా బాకీ శేఖర్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ధర్మపురి మున్సిపల్ కమిషనర్ మామిళ్ళ శ్రీనివాస్ రావు నామినేషన్ ప్రక్రియకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ధర్మపురి సిఐ రాంనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు జి.మహేష్, ఉదయ్ కుమార్, కృష్ణసాగర్ లు నామినేషన్ కేంద్రాల వద్ద భద్రత కల్పించారు.

# విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

### నోడల్ అధికారి చల్ల లక్ష్మారెడ్డి



**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 28 :** విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని జిల్లా తనిఖీ బృందం నోడల్ అధికారి చల్ల లక్ష్మారెడ్డి సూచించారు. బుధవారం ధర్మపురి మండలంలోని రాయపట్నం ప్రాథమికోన్నత పాఠశాల, పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను జిల్లా పర్యవేక్షణ తనిఖీ బృందం పరిశీలించారు. తనిఖీలో భాగంగా పాఠశాలలోని మౌలిక వసతులు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, రికార్డుల నిర్వహణ, మార్కుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడం తదితర అంశాలను పరిశీలించారు. తరగతి గదిలో బోధన విధానాన్ని పరిశీలించి తగిన సూచనలు చేశారు. విద్యార్థుల పఠనాసక్తిని పెంపొందించడానికి గ్రంథాలయ నిర్వహణ కమిటీని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం తిమ్మాపూర్ లో జరుగుతున్న ధర్మపురి మండల ప్రాథమిక పాఠశాలల కాంప్లెక్స్ మీటింగ్ లో పాల్గొని మండలంలోని నీ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ గూర్చి, ఎఫ్ఎల్ఎస్ మోక్ టెస్టు 2 జనవరి 30, 31 వ తేదీలో నిర్వహించాలని సూచించారు. పాఠశాలలో ఉండాల్సిన రికార్డుల నమోదు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో తనిఖీ బృంద సభ్యులు సర్వ సతీష్, మండల విద్యాధికారి సీతాలక్ష్మీ, తిమ్మాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి, రాయపట్నం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, రిసోర్స్ పర్సన్ లు సంతోష్, నరేష్ సి ఆర్ పి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో బిర్యాని సెంటర్ దగ్ధం



**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 28 :** ధర్మపురి పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్దగల స్టార్ బిర్యాని సెంటర్ లో బుధవారం తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ తో నిప్పు అంటుకొని బిర్యాని సెంటర్ దగ్ధమైంది. హోటల్ లోని పూర్తిగా ఫర్నిచర్ దగ్ధమైంది. ప్రతిరోజులా సిబ్బంది హోటల్ కు తాళాలు వేసి వెళ్లగా తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం సంభవించినట్లు తెలుస్తోంది. చుట్టుపక్కల వారు గమనించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పారు. హోటల్లోని రూ.95 వేల నగదు తో పాటు పూర్తిగా ఫర్నిచర్ అగ్నికి ఆహుతి అయింది. సుమారు పది లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు తెలిసింది. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# ప్రారంభమైన నామినేషన్ల పర్వం


### జగిత్యాలలో తొలి రోజు 21 నామినేషన్ల దాఖలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 28:** తెలంగాణ మున్సిపల్ ఎన్నికలల్లో భాగంగా బుధవారం నామినేషన్ల పర్వం మొదలైంది. కాగా జగిత్యాల పట్టణంలోని 50వ వార్డుల అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేయడానికి అధికార యంత్రాంగం రెండు నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. జగిత్యాల మున్సిపల్ కార్యాలయంతో పాటు, మెప్మా కార్యాలయంలో నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయగా బుధవారం నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. తోలి రోజు జగిత్యాల మున్సిపాలిటీలో మొత్తం 21 నామినేషన్లు దాఖలు కాగా, అందులో బిజెపి నుండి 7, కాంగ్రెస్ నుండి 12, బిఆర్ఎస్ 1, స్వతంత్ర అభ్యర్థి ఒక్కరు తమ నామినె షన్లను దాఖలు చేశారని అధికారులు తెలిపారు.

### ప్రశాంత వాతావరణంలో

# ఎన్నికల నిర్వహణకు సహకరించాలి



**చురకలు ప్రతినిధి, జగి త్యాల, జనవరి 28 :** ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహ ణకు ప్రతి ఒక్కరు సహకరించా లని జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రినిరెడ్డి అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్లు ప్రారంభమైన నేపథ్యంలో కోరుటురాయికల్ పట్టణాల్లో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ నామినేషన్ స్వీకరణ కేంద్రాలను, పలు పోలింగ్ కేంద్రాలను బుధవారం అదనపు ఎస్పీ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కొనసాగుతున్న నామినేషన్ ప్రక్రియ, నిర్వహణ తీరు, భద్రతా ఏర్పాట్ల గురించి తెలుసుకున్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం 100 మీటర్ల పరిధి నిబంధనలను అమలు చేయాలని నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తులను పంపవద్దన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాల్సి ఉంటుందన్నారు. అదనపు ఎస్పీ వెంట డిఎస్పీ రాములు, కోరుట్ల సీఐ సురేష్, ఎస్ఐలు చిరంజీవి, సుధీర్ రావు తదితరులున్నారు.

## ఎన్నికల నియమవళి పక్కాగా అమలు చేయాలి

### -నామినేషన్ కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలి

### -జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.



**చురకలు ప్రతినిధి, కోరుట్ల/ మెట్ పల్లి, జనవరి 28 :** ఎన్నికల నియమవళి పక్కాగా అమలు చేయాలని, నామినేషన్ కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మెట్ పల్లి, కోరుట్ల మున్సిపాలిటీల్లో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరుగుతోందా లేదా అనే విషయాన్ని స్వయంగా పరిశీలించారు.నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని నామినేషన్ కేంద్రాల వద్ద అన్నిరకాల ఫామ్స్ అందుబాటులో ఉండేల చూసుకోవాలని ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, శాంతియుత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### లైన్ మెన్ రాజు సన్మానించిన

# జనసేన నాయకులు ప్రభాకర్



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జనవరి (28):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో విధ్యుత్ శాఖ లో లైన్ మెన్ గా పని చేస్తున్న కోలిపాక రాజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ లైన్ మైన్ గా జిల్లా విధ్యుత్ శాఖ అదికారి సుదర్శనం చేతులమీదుగా ప్రశంస పత్రం పోందటం పట్ల బుధవారం వేములకుర్తి గ్రామంలో జనసేన, కాంగ్రెస్, బిజెపి లకు చెందిన నాయకులు,గ్రామస్తులు వేరువేరుగా శాలువలతో ఘణంగ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేన ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు రాధరపు ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు పుప్పాల నాగేశ్,రెడ్డవేన జయ రాజ్,అరె రమేష్, ఇజాపు రాజరెడ్ఢి,బుర్రి లక్షి నారయణ,రాధరపు దేవదాస్, కారం ఇంద్రయ్య, ఉసికెల చిన్నయ్య, ఎడిపెళ్ళి గంగారెడ్డి, నేమురి సాయికుమార్,కోటగిరి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## భూమి రి సర్వేను ప్రారంభించిన తహసీల్దార్



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జనవరి (28):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని బర్దిపూర్ గ్రామంలో బుధవారం భూమి రి సర్వేను ఇబ్రహీంపట్నం మండల తాహసిల్దార్ వరప్రసాద్ ప్రారంభించారు. ఈసందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ పునరావాస గ్రామమైన కోసం గతంలో వేములకుర్తి ,మూల రాంపూర్,ఎర్దండీ గ్రామలకు చెందిన 1606 ఎకరాల భూమిని రి సర్వే చేసి నక్ష ను ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ డీఐ ఆధ్వర్యంలో సర్వేయర్ల బృందం చే పనులు ప్రారంభం చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. ఈకార్యక్రమంలో డిఐ దేవరావు,ఆర్ ఐ రమేష్,మాజీ సర్పంచ్ సంఘం సాగర్,సర్వయర్ లు జి రమేష్, బర్గవి,రాజ్ కుమార్, రుపెష్,రైతులు రాధరపు దేవదాస్,రాజేశ్వర్,నవీన్, చిన్నోజీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లీగల్ సెల్ కార్యవర్గం నియామకం

**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 28 :** జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ లీగల్ నూతన కార్యవర్గాన్ని నియమిస్తూ బుధవారం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ లీగల్ సెల్ కన్వీనర్గా బాలే చందు, కో కన్వీనర్లుగా జక్కుల తిరుపతి, నోగురి వెంకటేష్, పాలవెల్లి శశిధర్ ను నియమించారు. పట్టణంలో పార్టీ ప్రయోజనాలను కాపాడుతూ, న్యాయపరమైన అంశాల్లో పార్టీకి అవసరమైన సలహాలు, సహకారం అందిస్త పార్టీ ప్రతిషను పెంపొందించే విధంగా పని చేయాలని జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కోరారు.

## జగిత్యాలలో బిఆర్ఎస్ భారీ చేరికలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 28 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణం 43వ వార్డుకు చెందిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘ అధ్యక్షులు గుమ్మల అంజయ్య కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే జగిత్యాల పట్టణ 18వ వార్డుకు చెందిన ఏనుగుల భూమయ్య కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి, జగిత్యాల పట్టణం 36 వ వార్డుకు చెందిన ఆరుముల్ల మానస శివకుమార్, 50 మంది బిజెపి పార్టీనీ వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉపాధ్యక్షుడు వొల్లెం మల్లేశం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం ప్రవీణ్, గంగారెడ్డి, బండారి విజయ్, తిరుపతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జగదీశ్వర్



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 28 :** అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఉపాధ్యక్షులుగా ఎన్నికైన టీఎన్జీఓ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ను జగిత్యాల జిల్లా ఉద్యోగుల సంఘాల నేతలు ఘనంగా సన్మానించారు. మారం జగదీశ్వర్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఉపాధ్యక్షులుగా తిరిగి ఎన్నికైన సందర్భంగా బుధవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా టీఎన్జీఓ భవన్ లో జగిత్యాల జిల్లా టిఎన్జివో అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి, జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు క్యారంగుల అరుణ, కార్యదర్శి యు.నారాయణ, కోశాధికారి సిహెచ్ సతీష్ కుమార్, రాజేశం, రాజశేఖర్ రెడ్డి, మణి తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మాంచి, భవిష్యత్తులో మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.

### రాష్ట్ర టిఎన్జివో అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన టిఎన్జివోలు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 28 :** ఇటీవల షిరిడిలో నిర్వహించిన అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య 18వ జాతీయ సమావేశాలలో భాగంగా టీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ఆల్ ఇండియా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఉపాధ్యక్షులుగా రెండవసారి ఎన్నికైన సందర్భంగా బుధవారం కరీంనగర్ టీ ఎన్జీవో భవన్ లో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో టిఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఉద్యోగులు హాజరై మారం జగదీశ్వర్ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు, ఏఐఎస్జిఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల సాధన పట్ల టీఎన్జీవో సంఘం చూపించే పోరాటపటిమకు నిదర్శనంగా తనకు ఈ పదవి

# ఆరుగురు నిందితులకు ఐదేళ్ల జైలుశిక్ష

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 28 :** కన్న కొడుకును బలవంతంగా దూరం చేసి తీవ్ర మనస్తాపానికి గురి ఆత్మహత్యకు పాల్పడే విధంగా చేసిన కేసులో ఆరుగురు నిందితులకు మెట్పల్లి సెషన్స్ జడ్జి డి.నాగేశ్వర్రావు ఐదేళ్ల జైలుశిక్ష, ఒక్కొక్కరికి రూ.2వేల జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు వెలువరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాలకు చెందిన జైనాపురం పెద్దిరాజుకు మల్లాపూర్ మండలం ముత్యంపేటకు సునీతతో 2004లో వివాహం జరుగగా, వీరికి మురారి కుమారుడు ఉన్నాడని, సునీత అనారోగ్య కారణాలతో 2011 జూన్ 2న ఉరి వేసుకొని మృతి చెందిందని తెలిపారు. సునీత మరణానంతరం మురారీని ఆమె కుటుంబసభ్యులు తీసుకెళ్లి మురారీని అతని తండ్రితో కలువనివ్వకపోవడంతో, 2011 అక్టోబర్ 4న పెద్దిరాజు ముత్యంపేటకు వెళ్లి తన కుమారుడిని ఇవ్వాలని కోరగా, నిందితులైన సింగసాని స్వామి, లక్ష్మి, మహేష్, ఐతరవేణి భూమయ్య, రామడుగు రవి, బఘ లక్ష్మిలు పెద్దిరాజుకు అతని కుమారుడిని ఇవ్వకుండా వేధింపులకు గురిచేయడంతో తీవ్ర మనస్తాపానికి గురైన పెద్దిరాజు యాసిడ్ సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. పెద్దిరాజును వెంటనే మెట్పల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, మెరుగైన చికిత్స నిమిత్తం జగిత్యాల, కరీంనగర్ ఆస్పత్రులకు తరలించారని, 2011 అక్టోబర్ 5న పెద్దిరాజు మృతి చెందాడని, మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు మల్లాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారని, విచారణ చేపట్టిన పోలీసులు నిందితుల వేధింపులతోనే పెద్దిరాజు ఆత్మహత్యకు పాల్పడినట్లు నిర్ధారించి, నిందితులను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా సాక్ష్యులను విచారించిన మెట్పల్లి సెషన్స్ జడ్జి డి.నాగేశ్వర్రావు నిందితులకు ఐదేళ్ల జైలుశిక్ష, రూ.2వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారని తెలిపారు. ఈ కేసులో నిందితులకు శిక్ష పడేందుకు కృషి చేసిన ఎస్ఐలు శశిధర్ రెడ్డి, సత్యనారాయణ, రాజమౌళి, పిపి ఆనంద్, సిఎంఎస్ ఎస్ఐ ఎస్.శ్రీకాంత్, కానిస్టేబుల్ వినోద్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# అల్ఫోర్స్‌లో సమ్మక్క -సారక్క జాతర

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 28 :** జగిత్యాల పట్టణంలోని కృష్ణానగర్లోని అల్ఫోర్స్ పాఠశాలలో సమ్మక్క -సారక్క జాతర కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సమ్మక్క-సారక్క వేషధారణలతో పాల్గొని, వారి సంప్రదాయాలు, ఆచారాలు, పూజా విధానాలను అందరికీ వివరించారు. సమ్మక్క సారక్క జాతరకు రాష్ట్రం నలుమూలల నుంచి ఆదివాసీలు



మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రజలు మేడారంకు తరలివచ్చి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలుస్తారని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, సంప్రదాయాలపై అవగాహన మరింత పెరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి పక్కాగా అమలు చేయాలి

**చురకలు ప్రతినిధి కోరుట్ల, జనవరి 28, ::--** కోరుట్ల మున్సిపాలిటీలో కొనసాగుతున్న నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా పారదర్శకంగా జరుగుతోందా లేదా అనే అంశాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు.నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను



ఆదేశించారు. అన్ని నామినేషన్ కేంద్రాల వద్ద అవసరమైన అన్ని రకాల ఫారములు అందుబాటులో ఉండేలా చూడాలని ప్రతి కేంద్రంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు.అలాగే ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని శాంతియుత వాతావరణంలో నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ దివాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి పక్కాగా అమలు చేయాలి

**చురకలు ప్రతినిధి కోరుట్ల, జనవరి 28,** : కోరుట్ల మున్సిపాలిటీలో కొనసాగుతున్న నామినేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా పారదర్శకంగా జరుగుతోందా లేదా అనే అంశాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు.నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా




అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని నామినేషన్ కేంద్రాల వద్ద అవసరమైనఅన్నిరకాల ఫారములు అందుబాటులో ఉండేలా చూడాలని ప్రతి కేంద్రంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని శాంతియుత వాతావరణంలో నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధవహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ దివాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సాయిబాబా 28వ వార్షికోత్సవ వేడుకలు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 28 :** ఎల్లారెడ్డిపేట మండలం బండ లింగంపల్లి గ్రామంలోని శ్రీసాయిబాబా మందిరంలో 28వ వార్షికోత్సవ వేడుకలు కన్నుల పండుగ గా బుధవారం జరిగాయి, సాయిబాబా పల్లకి సేవా కార్యక్రమాన్ని గుడి నుండి హైస్కూల్ వరకు ఆలయ కమిటీ వారు గ్రామ పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఆలయ పురోహితులు అన్వేష్ చారి,అభిలాష్ చారి అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ భక్త బృందం ఆలయంలో కుంబాభిషేకం 50మంది దంపతులచే హోమం ఘనంగా నిర్వహించారు.



గ్రామానికి చెందిన మహిళా భక్తులు మంగళ హారతులతో కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.ఆలయంలో 12 గ్రామాల భక్త బృందాలచే భజన పోటీల ను నిర్వహించారు.గెలుపొందిన భక్త బృందాలకు ఎల్లారెడ్డిపేట సత్సంగ సదనం శ్రీశ్రీశ్రీ సరస్వతి గోవిందా రాజులచారి ట్రబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి,శ్రీ అయ్యప్పా గురుస్వామి రాజు చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు.వీరు ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తకోటికి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.ఈ సందర్భంగా బ్రహ్మచారి లక్ష్మారెడ్డి భగవద్గీత ప్రవచనాలు బోధించారు, అనంతరం ఆలయ కమిటీ వారు భక్తకోటికి పెద్దఎత్తున అన్న ప్రసాద ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా స్వామివారిని తహసిల్దార్ సుజాత, స్థానిక సర్పంచ్,ఆలయ కోశాధికారి బాలరాజు నర్సా గౌడు,ఉపసర్పంచ్ బొడ్డు రాజు,ఆలయ కమిటీ అధ్యక్షులు నర్ర అంజిరెడ్డి ఉపాధ్యక్షులు మార్పు బాలచందర్ రెడ్డి, రైటర్ బాలచందర్ యాదవ్, కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు చెందిన నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదలను స్వీకరించారు.

# వైభవోపేతంగా మహాలింగేశ్వర ఆలయ వార్షికోత్సవం

**చురకలు విలేఖరి వీణవంక జనవరి 28 :** వీణవంక మండలం చల్లూరు గ్రామంలో శ్రీ గణపతి,శ్రీ పార్వతీ సమేత శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయంలో ద్వితీయ వార్షిక మహోత్సవం అంగరంగ వైభవంగా వేదమంత్రోత్సవాల మధ్య జరిగాయి. బుధవారం శ్రీ గణపతిపూజ, పుణ్యాహ వాచనం,రక్షాబంధనం,కలశస్థాపన,శ్రీ గణపతి,మూలమంత్ర, శ్రీ రుద్ర హవనం,పూర్ణాహుతి (108 కలశాలతో) అష్టోత్తర శతఘటాభిషేకం,అలంకరణ, అష్టోత్తర శతనామార్చన, నివేదన, మంగళహారతీ పూజలు చేశారు.ఈ సందర్భంగా దేవుని అనుగ్రహం గ్రామ ప్రజల,భక్తుల పై ఉండాలని అన్నారు.అనంతరం తీర్థప్రసాద వితరణ,అన్నప్రసాద వితరణ భక్తుల కోసం చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవం అధ్యక్షులు వాల బాల కిషన్ రావు,ఆలయ కమిటీ చైర్మన్ పెద్ది సమ్మిరెడ్డి,సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి, మాజీ సర్పంచ్లు జక్కు నారాయణ గౌడ్,



పెద్ది మల్లారెడ్డి,అర్చకులు రాజగోపాల శర్మ,పండితులు మధుసూదనా చార్యులు,కమిటీ సభ్యులు,భక్తులు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గద్దెకు చేరిన సారలమ్మ తల్లి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 28 :** కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామం లో గల శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా డప్పు చప్పుళ్ల మధ్య సార్లమ్మ తల్లిని ఊరేగించి గద్దెపై ప్రతిష్టింపజేశారు. బుధవారం గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజేంద్రనగర్ గుండారం రిజర్వాయర్ ప్రక్కన సార్లమ్మ తల్లి వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. అక్కడి నుండి సమ్మక్క తల్లిని డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగిస్తూ గద్దెకు తీసుకువచ్చారు. ఈ ఊరేగింపులో భారీ ఎత్తున భక్తులు హాజరై అమ్మవారిని తీసుకువచ్చారు కోయ పూజారులు సమ్మక్క తల్లిని తీసుకువచ్చే సమయంలో శివ సతుల పూనకాలతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది. అనంతరం భక్త సందోహం నడమ అమ్మవారిని కుంకుమబడిని సార్లమ్మ గద్యపై కోయ పూజారులు ప్రతిష్ట చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సై కొట్టే ప్రసాద్ ఏఎస్ఐ బాలాజీ నాయక్, దాసి సతీష్, జంగిలి రమేష్, లతా భారీ బంద్ వస్తే నిర్వహించారు.

## ఈ నెల30న, మండల స్థాయి సీఎం కప్ సెలెక్షన్స్

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 28 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల స్థాయి సీఎం కప్ (సెకండ్ ఎడిషన్) సెలక్షన్స్ ఈనెల30,శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్గటూర్‌లో నిర్వహించనున్నట్లు ఎంఈఓ బోనగిరి ప్రభాకర్ తెలిపారు. మండలం లోని అన్ని గ్రామాల క్రీడాకారులు తమవెంట రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆన్లైన్ టికెట్, ఆధార్ జిరాక్స్ లతో ఉదయం9గంటలకు వెల్గటూర్ హైస్కూల్ నందు హాజరు కావాలని తెలిపారు.ఈ సెలక్షన్‌లో కోకో,కబడ్డీ,వాలీబాల్, అథ్లెటిక్స్, ఇతర క్రీడల సెలెక్షన్స్ నిర్వహించ బడునని,పూర్తి వివరాలకై పీడీ రాజ్ కుమార్ సెల్ నం,7337096642 ను సంప్రదించవచ్చునని ఎం ఈ ఓ తెలిపారు.

## మహిళా శక్తి సంఘాల భవనానికి భూమి పూజ



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 28 :** వీణవంక మండలం ఇప్పలపల్లి గ్రామంలో బుధవారం మహిళా శక్తి సంఘాల భవన నిర్మాణం కొరకు కొబ్బరి కాయలు కొట్టి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెతుకు కుమార్ రెడ్డి, ఉపసర్పంచ్ నవీన్, ఏపి ఎం సుధాకర్ ,పంచాయతీ సెక్రటరీ రవి గ్రామైక్య సంఘానికి సంబంధించిన మహిళలు,ప్రజా ప్రతినిధులు,పాల్గొన్నారు.

## ఉత్తమ డిఈగా వీ ప్రభాకర్




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జనవరి 28 :** మంథని డివిజనల్ ఇంజనీర్ గా పనిచేస్తున్న వి ప్రభాకర్ ను ఉత్తమ డి ఈ గా ఎంపిక చేశారు. మంథని లో ఎన్పీడీసీఎల్ డీగా పనిచేస్తూ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించారు. సహ ఉద్యోగులతో కూడా సయోధ్యతో పనిచేస్తూ వారికి మార్గదర్శం గా మారి వినియోగదారుల పనులను సరైన సమయంలో చేయడంతో వి ప్రభాకర్ ను ఉత్తమ డి ఈ గా ఎంపిక చేశారు. దీంతో వరంగల్ లో టీజీఎన్ పిడిసిఎల్ సిఎండి కే వరుణ్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. అవార్డు అందుకున్న ప్రభాకర్ ను ఏడి ఈ వెంకట్, ఏఈలు అశోక్, రాజేందర్, మహేందర్ రెడ్డి, ఎస్ ఎల్ ఐ లు ఆహాద్ ,కృష్ణ, లైన్మెన్ ఓదెలు ముదిరాజ్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ నాపాస్కాబ్ చైర్మన్ రవీందర్ రావు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 28 :** ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ సర్పంచ్ ఎలగందుల నరసింహులును మాజీ నాప్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు పరామర్శించారు.సర్పంచ్ ఎలగందుల నరసింహులు మాతృమూర్తి నరసవ్వ అనారోగ్యంతో సంవత్సర కాలంగా బాధపడుతూ మంగళవారం కన్నుమూశారు.ఈ విషయం తెలుసుకున్న నాస్కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్రావు ఇంటికి వెళ్లి సర్పంచ్ ఎలగందుల నరసింహులును పరామర్శించారు.ఆయన వెంట సెస్ డైరెక్టర్ వరుస కృష్ణాహరి,సింగిల్ విండో మాజీ అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి,గంభీరావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాపగారి వెంకట స్వామి గౌడ్, పట్టణ మాజీ అధ్యక్షులు గందాడపు రాజులున్నారు.పరమార్శ ఈ సందర్భంగా సర్పంచ్ ఎలగందుల నరసింహులను అతని తండ్రి పోచయ్యలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్రెడ్డి,ప్రముఖ వ్యాపారి బచ్చు ఆంజనేయులు గుప్తా,దరువు కళాకారుడు పర్శరాములు బుధవారం పరామర్శించారు.

## మొదలైన సమ్మక్క సారలమ్మ జాతర

**-జాతర ఏర్పాట్లు పరిశీలించిన తహసిల్దార్**



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 28 :** వీణవంక మండలంలోని చల్లూరు,వీణవంక,కోర్కల్,పోతిరెడ్డిపల్లి గ్రామాలలో తెలంగాణలో అతిపెద్ద జాతరైన సమ్మక్క సారలమ్మ జాతరను మూడు రోజులపాటు అంగరంగ వైభవం గా జరుగుతాయి.బుధవారం కోయ పూజారులు మొదటగా కంకవనంతో జాతర మొదలవుతుంది.బుధవారం సాయంత్రం కోయ పూజారుచే డబ్బు చప్పుల మధ్య సారలమ్మను గద్దపై ప్రతిష్టాపన చేయడం జరిగింది.చల్లూరు జాతరను పనులం పరిశీలించిన తాసిల్దార్ రాజమల్లు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని కమిటీ సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో చల్లూరు జాతర చైర్మన్ బొంగుని పెద్దరాజయ్య,తాండ్ర లక్ష్మణ్, కమిటీ సభ్యులు,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మణ్, ఆర్ ఐ నర్సయ్య గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ అధ్యక్షునికి మాజీ సింగిల్‌విండో చైర్మన్ రాజనర్సింహారెడ్డి పరామర్శ




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 28 :** గంభీరావుపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ రహీంను కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ రాజనర్సింహారెడ్డి బుధవారం పరామర్శించారు. రహీం మాతృమూర్తి ఇటీవల స్వర్గస్తులైనారు.ఈ విషయం తెలుసుకొని వారి ఇంటికి వచ్చి రహీంతల్లి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవదేవుని ప్రార్థిస్తూ రహీంను కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ రాజనర్సింహారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగ రాజారాంరెడ్డిలు పరామర్శించి ఓదార్చారు.

# పార్టీల్లో టికెట్ల లొల్లి

## హుజురాబాద్లో మున్సిపోల్స్ ముఖచిత్రం

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలో ఎన్నికల రగడ రాజేస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల నుండి ప్రతి వార్డులో నలుగురైదుగురు టికెట్లు ఆశిస్తున్నారు. ఇందులో కొత్తగా పార్టీలో చేరిన వారితో పాటు సీనియర్ నాయకులు కూడా ఉన్నారు. అయితే అభ్యర్థుల ఎంపిక నియోజకవర్గ నేతలకు తలనొప్పిలా మారుతోంది. అలాగే రిజర్వేషన్లు కలిసి రాక ఇతర వార్డుల నేతలు టికెట్ల కోసం అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నారు. ప్రజల్లో, వార్డులో, ఓటర్లలో మంచిపేరున్న



అభ్యర్థులతోపాటు విరివిగా ఖర్చుచేసే అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే టికెట్లు రానివారిని బుజ్జగించి తమ అభ్యర్థుల విజయం కోసం పనిచేయించడం కూడా సవాలుగా మారుతోంది. ఐతే మున్సిపల్ చైర్మన్ పీఠంపై కూడా కొందరు ఇప్పటినుండే దృష్టిపెట్టారు. చైర్మన్ స్థానం ఎస్సి మహిళకు రిజర్వు అయింది. కాగా జనరల్ స్థానాల్లోనూ ఎస్సి మహిళలు రంగంలోకి దిగారు. కాగా ఒత్తిడి తెస్తున్న అభ్యర్థులను రాజకీయ పార్టీలు నామినేషన్ వేయాలని చెప్తున్నాయి. అభ్యర్థులు ఓ నామినేషన్ పార్టీ గుర్తుపై, మరో నామినేషన్ ఇండిపెండెంట్ గా దాఖలు చేస్తున్నారు. బి ఫారాలు దక్కనివారు రెబెల్ గా ఇండిపెండెంట్ గా పోటీ చేసే అవకాశాలు లేకపోలేవు. గతంలో పోటీ చేసి ఓటమి చెందిన కొందరు అభ్యర్థులు మళ్ళీ పోటీ చేస్తున్నారు. ఇదిలాఉంటే బుధవారం 15 మంది నామినేషన్లు దాఖలు చేసారు. గురువారం ఎక్కువ సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉంది. మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ల లొల్లి ఎటు దారితీస్తుందోననే ఉత్కంఠ నెలకొంది. బి ఫారాలు ఫిబ్రవరి మూడో తేదీ మధ్యాహ్నం మూడు గంటలలోపు సమర్పించాల్సి ఉంది. కాగా మరో ఆరురోజుల సమయం బీఫారాలు సమర్పించేందుకు ఉంది.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 28 :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా నామినేషన్ కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లను పరిశీలించి న ఆయనఅధికారులకు పలు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## 30,31న మండల స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలు




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 28 :** ఎల్లారెడ్డిపేట మండలంలో ఈ నెల 30,31 న మండలస్థాయిలో సి ఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎల్లారెడ్డి పేట ఎంపిడిఓ సత్తయ్య,ఎం ఈ ఓ కృష్ణ హరి లు తెలిపారు. ఈ టోర్నమెంట్ లో కబడ్డీ, వాలీబాల్ ,ఖో ఖో, అథ్లెటిక్స్ నిర్వహించడం జరుగుతుందనీ,క్రీడా పోటీలలో పాల్గొనే గ్రామాలలోనీ క్రీడాకారులను 30 తేదీ ఉదయం 10 గంటల వరకు ఎల్లారెడ్డిపేట గ్రామంలోని క్రీడా ప్రాంగణంలోకి రావాలని కోరారు. వాలీబాల్ కు అండర్ 18 ఏళ్లు, ఖో ఖోకు అండర్ 18 ఏళ్లు, కబడ్డీ కి 18 ఏళ్ల పైన వయస్సు కలిగిన వారు అథ్లెటిక్స్ కు కూడా అర్హులని ఎంపీడీఓ ,ఎం ఈ ఓ లు తెలిపారు.

# హుజురాబాద్ 25వ వార్డులో రసవత్తరంగా చతుర్ముఖ పోటీ

## గెలుపెవరిదో?

**చురకలు ప్రతినిధి - హుజురాబాద్, జనవరి 28 :** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్ 25 వ వార్డులో చతుర్ముఖ పోటీ నెలకొంది. బి ఆర్ ఎస్ నుండి వెన్నంపల్లి లావణ్య కిషన్, బీజేపీ నుండి మంచికట్ల ప్రశాంతి మురళి, కాంగ్రెస్ నుండి మంద శ్రీలత భిక్షపతి, ఇండిపెండెంట్గా పులి లత జగన్నాథం పోటీ చేస్తున్నారు. ఐతే వెన్నంపల్లి కిషన్ ఇక్కడ గతంలో మూడు సార్లు కౌన్సిలర్గా ఎన్నికయ్యారు. అయన ఇక్కడ పట్టు సాధించారు. కానీ ఈ సారి బిసి




మహిళకు ఈ స్థానం రిజర్వు కావడంతో తన సతీమణి లావణ్యను బరిలో నిలిపారు. ఆయనకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మద్దతు ఇస్తున్నారు. ఇక బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రశాంతి భర్త మురళి గతంలో పోటీ చేసి ఓటమి చెందారన్న సానుభూతి ఉంది. కాంగ్రెస్ నేత ప్రణవ్ అనుచరునిగా ఉన్న భిక్షపతి తన సతీమణి శ్రీలతను బరిలో నిలిపారు. గతంలో హుజురాబాద్ మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో ఎంపిటిసిగా పనిచేసిన పులి లత జగన్నాథం కూడా ఇండిపెండెంట్గా పోటీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఐతే విద్యానగర్లో మొత్తం వెయ్యి ఓట్లు ఉండగా తక్కువ పోలింగ్ జరిగే అవకాశం ఉంది. 300 ఓట్లు తెచుకున్నవారు గెలిచే అవకాశం ఉన్నట్లు అంచనావేస్తున్నారు. ఈవార్డులో ఎక్కువగా ఉద్యోగులు, బిసిలు, ఓసీలు ఉన్నారు. ఇప్పటికే నలుగురు అభ్యర్థులు ఉధృతంగా ప్రచారం చేస్తుండగా గెలుపెవరిదో వేచిచూడాల్సిందే.

## బిఆర్ఎస్ అభ్యర్థుల తొలి జాబితా విడుదల

**చురకలు ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట జనవరి 28 :** సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసింది. 18 మంది అభ్యర్థుల ను ప్రకటించిన బీఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి తుల ఉమ. ఈ కార్యక్రమంలో జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య తో పాటు పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలపై అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి...** స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దాఖలైన నామినేషన్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకుని, వెంటవెంటనే రోజు వారీగా టీ.పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, వారి సందేహాలు నివృత్తి చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 30వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని సూచించారు. నామినేషన్ పత్రాలను సమగ్రంగా పరిశీలన చేసేలా అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. కలెక్టర్ వెంట జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్, హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ ఉన్నారు.

# గెలుపెవరిదో?


మంచికట్ల ప్రశాంతి మురళి


మంద శ్రీలత భిక్షపతి


వెన్నంపల్లి లావణ్య కిషన్


పులి లత జగన్నాథం

**చురకలు ప్రతినిధి - హుజురాబాద్, జనవరి 28 :** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్ 25 వ వార్డులో చతుర్ముఖ పోటీ నెలకొంది. బి ఆర్ ఎస్ నుండి వెన్నంపల్లి లావణ్య కిషన్, బీజేపీ నుండి మంచికట్ల ప్రశాంతి మురళి, కాంగ్రెస్ నుండి మంద శ్రీలత భిక్షపతి, ఇండిపెండెంట్గా పులి లత జగన్నాథం పోటీ చేస్తున్నారు. ఐతే వెన్నంపల్లి కిషన్ ఇక్కడ గతంలో మూడు సార్లు కౌన్సిలర్గా ఎన్నికయ్యారు. అయన ఇక్కడ పట్టు సాధించారు. కానీ ఈ సారి బిసి మహిళకు ఈ స్థానం రిజర్వు కావడంతో తన సతీమణి లావణ్యను బరిలో నిలిపారు. ఆయనకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మద్దతు ఇస్తున్నారు. ఇక బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రశాంతి భర్త మురళి గతంలో పోటీ చేసి ఓటమి చెందారన్న సానుభూతి ఉంది.

కాంగ్రెస్ నేత ప్రణవ్ అనుచరునిగా ఉన్న భిక్షపతి తన సతీమణి శ్రీలతను బరిలో నిలిపారు. గతంలో హుజురాబాద్ మేజర్ గ్రామపం చాయతీగా ఉన్న సమయంలో ఎంపిటి సిగా పనిచేసిన పులి లత జగన్నాథం కూడా ఇండిపెండెంట్గా పోటీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఐతే విద్యానగర్లో మొత్తం వెయ్యి ఓట్లు ఉండగా తక్కువ పోలింగ్ జరిగే అవకాశం ఉంది. 300 ఓట్లు తెచుకున్నవారు గెలిచే అవకాశం ఉన్నట్లు అంచనావేస్తున్నారు. ఈవార్డులో ఎక్కువగా ఉద్యోగులు, బిసిలు, ఓసీలు ఉన్నారు.

## ఏసిబి దాడులు.. విజిలెన్స్ విచారణ మీ అభివృద్ధికి నిదర్శనం

**మొదటి పేజీ తరువాయి...** ప్రాధాన్యతను గుర్తించి రెండేళ్ల క్రితమే తాను అధికారుల దృష్టికి తీసుకెళ్లి అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరానని, పదేళ్ల నుండి అభివృద్ధి చేస్తే ఎవరు అడ్డుకున్నారని ప్రశ్నించారు. 2017లో యావర్ రోడ్డును 100 ఫీట్లకు విస్తరించాలని ప్రభుత్వానికి మున్సిపల్ పాలకవర్గం తీర్మాణం పంపిస్తే కాంగ్రెస్కు ఎక్కడా పేరు వస్తుందోనని యావర్ రోడ్డు విస్తరణ అంశాన్ని తొక్కి పెట్టారన్నారు. ఇంటిగ్రేడెట్ మార్కెట్ ప్రారంభించి రెండేళ్లు అవుతున్నా ఎందుకు వినియోగంలోకి తీసుకరాలేదని, కాంట్రాక్టర్ కు బిల్లు రాకపోతే గోడౌన్ ను ఉపయోగించుకుంటారా అని, ఇంటిగ్రేటెడ్ కాంట్రాక్టర్ ను ఎందుకు సపోర్ట్ చేస్తున్నారని, చిన్న కాంట్రాక్టర్ల బిల్లులు రాకపోతే మీకు బాధలేదా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో తన బాధ్యతను తాను నిర్వర్తిస్తున్నానన్నారు.